జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 03-7-2025 పేజీలు : 7

కరీంనగర్ : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్ర పర్యటన వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల, బ్లాక్ శాఖల అధ్యక్షులను, ముఖ్య నేతలను పెద్ద ఎత్తున తరలించేందుకు సన్నద్ధమవుతున్నది. మూడు నెలల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈనెల 4న ఎల్‌బీ స్టేడియంలో ఖర్గే ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న గ్రామ, మండల, బ్లాక్, జిల్లా శాఖల అధ్యక్షుల సమ్మేళనం రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేసి పటిష్టమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయాలని అధిష్ఠానం భావిస్తోంది. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఇప్పటికే జిల్లాల్లో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా, పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో ఇప్పటికే ప్రత్యేక కార్యాచరణతో ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. డీసీసీ కార్యాలయంలో కవ్వంపల్లితోపాటు పార్లమెంట్ నియోజకవర్గ పీసీసీ సమన్వయ కర్తలు మహ్మద్ ఖాజా ఫకృద్దీన్, ఆడం రాజ్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.



7 లో..

# ఖర్గే సభపై కాంగ్రెస్ నజర్

## ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను
# సిద్ధం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పాఠశాల ప్రాంగణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- పాఠశాల వివరాలను ఎప్పటికప్పుడు యూ.డి.ఐ.ఎస్.ఈ లో అప్ డేట్ చేయాలి
- మంథని మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై
- హెడ్ మాస్టర్ లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

3 లో..

**పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూలై 02 :** ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోని, వాటి సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.



# యూరియా కోటాలో కోత!

- ఆర్ఎఫ్‌సీఎల్ నుంచి రాష్ట్ర కోటా సగానికి తగ్గింపు
- 2024 ఏప్రిల్-జూన్ మధ్య 1.3 లక్షల టన్నుల సరఫరా
- ఈ ఏడాది మాత్రం 71 వేల టన్నులకే పరిమితం
- జూలై నెల కోటా... 30వేల టన్నులకు కుదింపు



**కోల్‌సిటీ, జూలై 2:** రామగుండం ఎరువుల కర్మాగారం(ఆర్ఎఫసీఎల్) నుంచి రాష్ట్రానికి అందాల్సిన యూరియాలో కోత పడుతోంది. వర్షాకాలం సీజన్‌లో సాగు ఊపందుకోవడంతో రైతులు యూరియా కోసం బారులుదీరుతుండగా, రాష్ట్ర విజ్ఞప్తులను డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫెర్టిలైజర్స్(డీవోఎఫ్) పట్టించుకోని పరిస్థితి ఉంది. రామగుండం ఎరువుల కర్మాగారంలో రాష్ట్ర ప్రభుత్వానికి వాటా ఉన్నా.. మొండి చేయి తప్పడం లేదు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండంలో మూసేసిన ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సీఐ)యూనిట్‌ను కేంద్రం పునరుద్ధరించిన విషయం తెలిసిందే. 12లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మించిన ఫ్యాక్టరీలో మూడేళ్లుగా ఉత్పత్తి కొనసాగుతోంది. ఇందులో తెలంగాణకు సైతం 11శాతం వాటా ఉంది. ఆయా రాష్ట్రాల్లో సాగు విస్తీర్ణం, యూరియా అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ సారథ్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫెర్టిలైజర్స్(డీవోఎఫ్) కోటాలు కేటాయిస్తుంది. గత ఏడాది 11.94లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి జరిగితే.. రాష్ట్రానికి 4.68లక్షల టన్నులు(సుమారుగా 45శాతం) రవాణా చేశారు.

# ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పాఠశాల ప్రాంగణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**పాఠశాల వివరాలను ఎప్పటికప్పుడు యూ.డి.ఐ.ఎస్.ఈ లో అప్ డేట్ చేయాలి**

**మంథని మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై -02 :**
ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోని, వాటి సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని మండలంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ పై హెడ్ మాస్టర్ లతో పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని మండలంలో 59 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రతి రోజు పాఠశాలలో ఫేషియల్ రికగ్నైంట్ సిస్టం ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని అన్నారు. టీచర్లకు సెలవులు మంజూరు విషయంలో నిబంధనలు పాటించాలని, ఒకేసారి టీచర్లు అంతా సెలవులు పెట్టకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం స్కావెంజర్స్ నిధులను ప్రభుత్వం ముందుగానే విడుదల చేస్తుందని, పాఠశాల ప్రాంగణం, పరిసరాలను క్లీన్ గా మెయింటైన్ చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను ప్రతిరోజు పరిశీలించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు.
పాఠశాలలోనే త్రాగునీటి సరఫరా పైప్ లైన్ సరిగ్గా ఉందో లేదో పరిశీలించాలని అన్నారు. టీచర్లు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు యూ.డి.ఐ.ఎస్.ఈ లో అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల వార్షిక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే 10 నెలల పాటు సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు ఉపాధ్యాయులు ప్రణళికాబద్ధంగా పనిచేసేలా చూడాలని అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు బోధన ఎలా ఉంటుంది, విద్యా ప్రమాణాలు పెంచడానికి ఇంకా ఏ చర్యలు తీసుకోవాలి ఇలాంటి అంశాల పై రివ్యూ సమావేశాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ తెలిపారు. హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు సంయుక్తంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.కాంప్లెక్స్ పరిధిలో ఉన్న సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలని అన్నారు. హై స్కూల్ విద్యార్థులకు పాఠ్యాంశాల అర్థమయ్యేలా బోధించాలని అన్నారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశాలు ప్రతి నెలా జరగాలని, వీటికి కనీసం 60 శాతం తల్లిదండ్రులు హాజరు అయ్యేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వస్తువులు కల్పనకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. వన మహోత్సవం క్రింద మొక్కల పెంపకం లక్ష్యాలు సాధించాలని, పెట్టిన మొక్కల జియో ట్యాగింగ్ వేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు



**జగిత్యాల టౌన్ జులై 2 ప్రజా జ్యోతిః**
జగిత్యాల మోతే గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 35 మోతే తాళ్ల దగ్గర మారెమ్మ గుడి దానికి సంబంధించి కబ్జా కు గురయ్యింది అని, మారెమ్మ గుడికి వెళ్లే దారి లేకుండా భక్తులు ఇబ్బంది పడుతున్నారని, అట్టి దారిని ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే ను కలిసి వినతిపత్రం అందజేసిన ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్ సంఘం అధ్యక్షులు నీలం పెద్దలు ఉపాధ్యక్షులు రాజేష్ ప్రధాన కార్యదర్శి కట్ట గంగాధర్ సహాయ కార్యదర్శి కట్ట రాజం కోశాధికారి జైనపురం జగదీష్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో “వనమహోత్సవం”



**చొప్పదండి, జూలై 2( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణం లోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద బుధవారం మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో “వనమహోత్సవం” కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టి మొక్కలు నాటారు. మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ స్వర్గం శివాని, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్నం అంజయ్య, మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఎం అనిత, జూనియర్ అసిస్టెంట్, వార్డు అధికారులు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ క్రైమ్ ఇంటెల్లీయోట్స్, ప్రిస్కూల్ డెకేర్ స్కూల్ లో డాక్టర్స్ డే సెలబ్రేషన్



**జగిత్యాల టౌన్ జులై 2 ప్రజా జ్యోతిః**
నిన్న జరిగిన డాక్టర్స్ డే సందర్భంగా ఫస్ట్ క్రైమ్ ఇంటెల్లీయోట్స్, ప్రిస్కూల్ డెకేర్ స్కూల్ లో చిల్డ్రన్స్ కు డాక్టర్ అనే వృత్తిపై అవగాహన ఇస్తూ డాక్టర్ అనే వృత్తి మనిషికి మరో ప్రాణం పోసే వృత్తి అని తెలుపుతూ వివరించడం జరిగింది. పిల్లలు డాక్టర్ వృత్తిపై స్క్రిప్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ డాక్టర్స్ పాల్గొని మా వృత్తిని చిన్నపిల్లలకు వివరించడం వల్ల పిల్లలకు డాక్టర్ వృత్తి పైన అవగాహన వస్తుంది అన్నారు.

## చెట్టును ఢీకొన్న ద్విచక్ర వాహనం..ఇద్దరు యువకుల మృతి



**కొడిమ్యాల,జూలై 02,(ప్రజాజ్యోతి):**
చెట్టును ఢీకొని ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన కొడిమ్యాల మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన జడ గణేష్(22),దయ్యాల రాజు(25) ద్విచక్ర వాహనంపై అతివేగంగా వెళ్తూ కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామ శివారులోని మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొనగా ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ముర్మురు నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

**–ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి),, జూలై –02:** ముర్మురు నుంచి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూర్మురు హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి పంప్ హౌస్ ప్యానెల్ రూమ్లో గల మిషన్ భగీరథ ప్యానల్ బోర్డులో సాంకేతిక సమస్య తలెత్తడం వలన జూలై 2 ఉదయం 9.45 గంటల నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని, మరమ్మత్తు పూర్తి కాగానే నీటి సరఫరా పునరుద్ధరించ బడుతుందని, అందరూ సహకరించాలని మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎమ్మార్పీఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ఈనెల 7 లోపు ప్రతి ఒక్కగ్రామంలో ?**

**ఎమ్మార్పీఎస్ గద్దెనిర్మానం చేసుకోవాలి**

**పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు**



ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి బలోపేతానికి మాదిగ సోదరులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు అన్నారు బుధవారం అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో బిసి సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ తో కలిసి ఎమ్మార్పీఎస్ గద్దెనిర్మానానికి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రతి ఒక్క గ్రామంలో పెద్ద ఎత్తున జరుపుకోవాలని కోరారు ప్రతి ఒక్క కులంలో తమ అస్తిత్వాన్ని చాటుకుని సంఘాలను ఏర్పాటు చేసుకొని బలోపేతానికి కృషి చేస్తున్నారని మన మాదిగ సోదరులు కూడా ఒక యూనిటీతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల ఇన్చార్జ్ మడిపల్లి దశరథం పొన్నాల ఆంజనేయులు తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్క నాటాలి



**గోదావరిఖని , జులై (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరు మొక్క నాటాలని జమాత్ ఇస్లాంమీ హింద్ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ నిజమి,సి ఐ ఓ ఆర్గనైజర్ ఫహీ మున్నీస తెలిపారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.మట్టి మొక్కలు చేతుల్లో,దేశ ప్రేమ హృదయాల్లో అనే నినాదంతో జమాత్ ఇస్లామీ హింద్,చిల్డ్రన్ ఇస్లామిక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు,పర్యావరణ పరిరక్షణలో తాము భాగస్వాములమవుతామన్నా. దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని జూన్ 25 నుంచి జూలై 25 వరక చేపడుతున్నట్లు చెప్పారు.దేశాన్ని పచ్చదనంతో ఆహ్లాదకరంగా మార్చడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందన్నారు.మొక్కలు నాటడంతో వాటి పరిరక్షణ కూడా ఎంతో అవసరమన్నారు.మొక్కలు వృక్షాలుగా మారి భూమి సంరక్షణకు,మనిషి మనగడకు ఎంతగానో దోహదపడుతుందన్నారు.మొక్కల వల్ల కలిగే ప్రయోజనాల పై అనేక అవగాహన కార్యక్రమాలతో పాటు పిల్లలకు క్విజ్ పోటీలు నిర్వహింస్తున్నట్లు తెలిపారు.సి ఐ ఓ చేపట్టే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.విలేకరుల ఈ సమావేశంలో జమాఅతే ఇస్లాంమీ హింద్ గోదావరిఖని అధ్యక్షులు సయ్యద్ జావెద్ అక్మల్ హుసైని,మహిళా విభాగం అధ్యక్షురాలు సాబెరా నాజ్,జామియా మస్జిద్అధ్యక్షులుఫసియుద్దీన్,ముహమ్మద్ముస్తఫా,పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను, రోడ్డును పరిశీలించిన ప్రభుత్వ విప్





**కోనరావుపేట:జూలై.2(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని మర్తన్నపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కాసేపు మాట్లాడారు లబ్ధిదారులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం పట్ల సంతోషంగా ఉందని ఇల్లు కట్టుకునే అడుగుజాగా ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చినట్లు తెలిపారు. **రోడ్డు పరిశీలన:** ఇటీవల ఎంఎంఆర్ గ్రాంట్ కింద వేములవాడ నంది కమాన్ నుండి నాగారం వరకు 1 కోటి 50 లక్షలతో ఇటీవల నిర్మించిన రోడ్డును విప్ పరిశీలించారు. మిగిలిపోయిన 60 మీటర్ల రోడ్డును త్వరలోనే పూర్తి చేస్తానని పేర్కొన్నారు అతని వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాష జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగభూషణం జగన్ రెడ్డి మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు సుంకరి రెడ్డి ఉప్పుల గంగాధర్ భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

# విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మక మైన బోధన అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం సైకిల్స్ ఏర్పాటు**

**ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో ప్రారంభించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూలై –02 :** విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మకమైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసుల్తాన్ పూర్ గ్రామం మాజీ సర్పంచ్ కీ.శే .తానిపర్తి కాంతారావు జ్ఞాపకార్థం వారి 6 కుమారులు పాఠశాలకు అందించిన దాదాపు 5 లక్షల రూపాయల విలువ గల ఎలెక్ట్రిక్ ఆటో ను, 19977–78 సంవత్సర 7వ తరగతి విద్యార్థులు అందించిన 2 లక్షల 16 వేల రూపాయల విలువ గల డైనింగ్ టేబుల్ సెట్ లను ప్రారంభించారు. సుల్తాన్ పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా 9 లక్షల రూపాయలతో శిధిలావస్థలో ఉన్న డైనింగ్ హాల్ రిన్నోవేషన్ పనులు, 5 లక్షల రూపాయలతో చేపట్టిన అంతర్గత రోడ్డు, గేటు ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన షూస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిల్స్ అందించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు దాతలు అందించిన కిచెన్ షెడ్డు కు అవసరమైన 9 డైనింగ్ టేబుల్స్, 18 బెంచీలను కలెక్టర్ పంపిణీ చేశారు. విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలిగేడు తహసీల్దార్ యాకన్న, ఎంపిడిఓ భాస్కర్ రావు, మండల విద్యాశాఖ అధికారి పాఠశాల హెడ్మాస్టర్ నరేంద్ర చారి, సంతోష్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చనిపోయిన హెూం గార్డ్ కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూత

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై 2:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి రామగుండం సబ్ యూనిట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హెూం గార్డ్- 275 మాతంగి. రమేష్, భార్య భార్గవి కి తెలంగాణ రాష్ట్ర హెూం గార్డ్స్ సంక్షేమ నిధి నుండి మంజూరైన 15 వేల రూపాయల చెక్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వారి కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్స్ ఆర్ ఐ వామన మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## హెూంగార్డులకు రెయిన్ కోట్ల పంపిణీ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి):** జూలై 2:వర్షాకాలం ప్రారంభం కావడంతో విధి నిర్వహణలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు హెూంగార్డులకు రెయిన్ కోట్లను హెూంగార్డ్స్ కు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పంపిణీ చేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ...పోలీసు వ్యవస్థలో హెూంగార్డు అధికారులు ప్రజల రక్షణ కోసం సమర్థవంతంగా విధులు నిర్వహణ కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. వర్షకాలం సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, రాత్రిపూట విధుల్లో బందోబస్తు వంటి విధులను హెూంగార్డులు కొనసాగించడానికి రెయిన్ కోట్స్ సహాయపడుతాయని అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ హెూం గార్డ్స్ కు రెయిన్ కోట్స్ అందరికి రెండు రోజులలో అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ఐ హెూం గార్డ్స్ వామన మూర్తి, హెూం గార్డ్స్ పాల్గొన్నారు.



## మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని

### అప్పుల పాలు చేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమే

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి ),జూలై 2:** మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది గత టిఆర్ఎస్ ప్రభుత్వమే అని పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణ విమర్శించారు. బుధవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో పర్యటించారు. ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను పరామర్శించారు . ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూబిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు పనికి రాకుండా పోయిందన్నారు. కమిషన్ల కోసమే ప్రాజెక్టులు కట్టి టిఆర్ఎస్ నాయకులు లబ్ది పొందారు అని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టు అవసరం లేకున్నా 1,50,000 మెట్రిక్ టన్నుల దాన్యం పండింది అన్నారు. అంటే ప్రజలు అర్థం చేసుకోవాలి. కాలేశ్వరం ప్రాజెక్టు అవసరమా అని అన్నారు. లక్ష కోట్ల రూపాయలు వృథా తప్ప రైతులకు మేలు చేసిన దాఖలాలు లేవు అన్నారు. కెసిఆర్ మాధురిగానే కమిషన్ల కోసం ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బనకచర్లప్రాజెక్టు నిర్మించాలని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం, ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకుంటాం అని అన్నారు. బిజెపి పార్టీకి తెలంగాణ రాష్ట్రంపై ఎందుకు అంత ద్వేషం అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణకు చేసిందేంటి అని బిజెపి నాయకులను ప్రశ్నించారు. ఇద్దరు సీఎంలను కూర్చోబెట్టి సమస్యను చక్కదిద్దే ప్రయత్నం చేయవలసిన బిజెపి ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తుంది అని మండిపడ్డారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఈ విషయాల పై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం కానీ పేర్కొన్నారు.

ఒక ప్రాంతానికి ఒక పార్టీకి ఎలా సపోర్ట్ చేస్తారో ప్రశ్నిస్తాం కానీ వంశీకృష్ణ హెచ్చరించారు. తెలంగాణకు అన్యాయం చేస్తే ఊరుకోం అని అన్నారు. తెలంగాణకు రావలసిన నిధులు హక్కులు కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతాం అని పేర్కొన్నారు.



# నేర దర్యాప్తు లో మరింత శాస్త్రీయత

### - పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) జులై 2 :**
పోలీసు వృత్తిలో మరింత నైపుణ్యం, సామర్థ్యం, ప్రతిభ పెంపొందించుకునేందుకు 'పోలీసు డ్యూటీ మీట్' నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ జూలై నెలలో వరంగల్ లో నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా డిజిపి ఆదేశాల మేరకు కాళేశ్వరం జోన్ పరిధిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి మంచిర్యాల్ జోన్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ విధుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత సాధించే దిశగా అవ గాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో నేర విచారణకు ఎదురయ్యే అంశాలకు సంబంధించి విధులపై ప్రదర్శన చేయడం ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని బుధవారం కాళేశ్వరం జోన్ పరిధిలోని అధికారులకు సిబ్బంది కి 1. సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్ లో ఫొరెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్ లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ 2. యాంటి సబాటేజ్ చెక్ ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, 3. కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, 4. డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్ఈవెంట్ లో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్ పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించామని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెలలో వరంగల్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వెస్టిగేషన్ కోసం సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి, ఆలోచనలను మార్పిడి పోలీసుల చేసుకోవడానికి, వృత్తిపరమైన పనితీరు యొక్క సామర్థ్యం మరియు మెరుగుదలకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రా, జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని ఇక్కడ ఎంపికై కాలేశ్వరం జోన్ తరపున రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ఏ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, సిసిఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఆర్ ఐ లు దామోదర్, వామనమూర్తి, మల్లేశం, శ్రీనివాస్ లు, కమీషనరేట్ పరిధి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లా ల పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దివ్య క్షేత్రంలో మండలాభిషేక మహెూత్సవం

### శ్రీశ్రీశ్రీ పూజ్య గురు హూమేష్ స్వామీజీ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు

**చిగురుమామిడి జూలై:(ప్రజా జ్యోతి):**
:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శ్రీపాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ దివ్య క్షేత్రంలో పీఠం ట్రస్ట్ వారి సౌజన్యంలో శ్రీశ్రీశ్రీ పూజ్య గురు హూమేష్ స్వామీజీ కరకమలములచే పంచముఖ హనుమాన్ స్వామివారి మండల పూజా కార్యక్రమం అత్యంత వైభవపేతంగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగమ శాస్త్ర పండితులు నెమలికొండ రమణాచార్య స్వామి,హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాద వితరణ,అన్నప్రసాద వితరణ కార్యక్రమం అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, ఆకవరం శివప్రసాద్, తెరాల సత్యనారాయణ,



కొలుగూరి మోహన్ రెడ్డి,గూడెం లక్ష్మి, అచ్చ రవీందర్,పన్యాల రాజిరెడ్డి,తేరాల అమర్,నరేందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి,బాపురెడ్డి,మధు,గణేష్, వెంకటమల్లు,సురేష్,సంపత్, ప్రశాంత్,ప్రవీణ్ కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీని తనిఖీ చేసిన కలెక్టర్

**చొప్పదండి, జూలై 2 ( ప్రజా జ్యోతి):**
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చొప్పదండి మండలం లోని గుమ్లాపూర్ గ్రామపంచాయతీని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో ముఖ్యంగా ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లను, జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అందులోని వసతులను పరిశీలించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా, ప్రజల అనుగుణంగా నిర్మించాలని అధికారులను కోరారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిసరాలను పరిశుభ్రతను పర్యవేక్షించి కొన్ని సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీవో వేణుగోపాలరావు , ఎంపీ ఓ రాజగోపాల్, హౌసింగ్ ఏఈ సుప్రియ, డాక్టర్ సాజిద పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేయర్లు రైతులకు నాణ్యమైన సేవలు అందించాలి

**జమ్మికుంట తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి.**





**జమ్మికుంట, జూలై 2 (ప్రజాజ్యోతి) :** రెవెన్యూ శాఖలో సర్వేయర్ల పాత్ర కీలకమని నిరంతరం వారి సేవలను ప్రజలకు అందించి వారి మన్ననలను పొందాలని విధి నిర్వహణలో పారదర్శకంగా పనిచేయాలని జమ్మికుంట తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం లైసెన్సుడ్ సర్వేయర్లను నియమించిందని వారంతా జమ్మికుంట ఇల్లందకుంట మండలాలలో సీనియర్ సర్వేయర్ మనోజ్ రావు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ బుధవారం జమ్మికుంట తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు.. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, రెవెన్యూ శాఖలో సర్వేయర్ల ది కీలక పాత్ర అని వారు వారి సేవలను నిత్యక్షపాతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలను అందించాలని వారికి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుకుని ఫీల్డ్ వర్క్ లో మెలుకువలు నేర్చుకొని మీ విధులు సక్రమంగా నిర్వర్తించుకోవాలని వారికి సూచించారు. ఎంతో అనుభవం కలిగిన సీనియర్ సర్వేయర్ మనోజ్ రావు ఆధ్వర్యంలో మీరు శిక్షణ పొందడం సంతోషకరమని భవిష్యత్తులో మీరు విధులు నిర్వహించే చోట రెవెన్యూ శాఖకు మచ్చ రాకుండా విధులు నిర్వహించి ప్రభుత్వానికి ప్రజలకు సేవ అందించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం సర్వేయర్ మనోజ్ రావు మాట్లాడుతూ, శిక్షణలో 40 మంది పాల్గొన్నారు 20 మంది చొప్పున రెండు టీమ్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం లైసెన్సుడ్ సర్వేయర్లను నియమించిందని వారికి భూ సమస్యలపై అవగాహన కల్పించడంతోపాటు క్షేత్ర పరిశీలన కూడా నేర్పించడం జరిగిందని ఆయన క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి వారికి వివరంగా తెలుపుతూ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 40 మంది లైసెన్సుడ్ ట్రైనింగ్ సర్వేయర్లు సీనియర్ సర్వేయర్ మనోజ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చీర రితిక రుతికలు ఆయురారోగ్యాలతో ఉండాలి

**-రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య**





**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 2:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్న పల్లె ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న చీర రితిక రుతిక అనే విద్యార్థినిల పుట్టినరోజు జన్మదిన వేడుకలను బుధవారం రోజున పాఠశాలలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు తోటి విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఉపాధ్యాయులు తదితరులు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధితునికి ఆర్థిక సహాయం అందజేసిన

**ఫ్రెండ్స్ యూత్ సభ్యులు**



**కోనరావుపేట:జూలై.2(ప్రజా జ్యోతి):** బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయ్యి పక్షవాతానికి గురై చికిత్స పొందుతున్న బాధితునికి నిమ్మపల్లి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. కోనరావుపేట మండలం నిమ్మపెల్లి గ్రామానికి చెందిన గౌర రమేష్ బతుకు దేరువు కోసం ఇటీవల ఒమన్ దేశం వెళ్తుండగా బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. రమేష్ చికిత్స కోసం ఇప్పటికే రూ .3 లక్షల వరకు అయ్యాయని, ఎమర్జెన్సీ సర్జరీ కోసం మరో రూ.5 లక్షలు అవసరమున్నాయని వైద్యులు తెలపారని దాతలు ఎవరైనా స్పందించి ఆర్థిక సహాయం అందించాలని రమేష్ భార్య గౌరు లత వేడుకుంటున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో మెరుగైన వైద్యం కోసం చేతిలో చిల్లిగవ్వలేదని దాతలు సహాయం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. దాతలు ఫోన్ పే నంబర్.9676756326 కు సహాయం చేయాలని వేసుకుంటున్నారు.

# మహా టీవీపై దాడి హేయమైన చర్య

**- ఓడేటి చంద్రశేఖర్**



**రామగిరి, జూలై 2 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్‌లోని మహా టీవీ న్యూస్ కార్యాలయం పై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు జరిపిన దాడిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. ఇది హేయమైన చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. "మీడియా సమాజానికి అద్దం. ప్రజల సమస్యలను వెలికి తీసే నాల్గో ???ంభంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పనిచేస్తోంది. ఇటువంటి సంస్థలపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య," అని చంద్రశేఖర్ అన్నారు. అయితే ఏదైనా వార్త ఇబ్బందికరంగా అనిపించినా చట్టబద్ధంగా పరిష్కారం కోరాల్సి ఉందని, దాడులు హింసకు దారితీసే మార్గమేనని హెచ్చరించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కేంద్రం, రాష్ట్రాలు తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ జిల్లా నాయకులు కొత్త కమలాకర్, రామగిరి మండల అధ్యక్షుడు సందేల శ్రీనివాస్, కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు తాటి పాముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషన్ ను సన్మానించిన ఉస్తేం శ్రీనివాస్



**సుల్తానాబాద్ జూలై 2 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన తిప్పరాజు రమేష్ ను బుధవారం ప్రగతి మత్స్య కార్మికుల వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజరాజేశ్వరి అమ్మవారికి శాకాంబరీ ఉత్సవాలు



**కరీంనగర్ రూరల్,జూలై 02,ప్రజాజ్యోతి:** కరీంనగర్ 4వ డివిజన్ దుర్శేడ్ లో శ్రీ మరకత లింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శాకాంబరీ ఉత్సవాలు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు సమర్పించిన 108 రకాల పండ్లు కూరగాయలు, పూలతో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి.. పండ్లు, పూలు, కూరగాయలతో అమ్మవారికి అలంకరణ చేశారు. స్వామి వారి అమావార్ల దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవరాజు. ప్రశాంత్ శర్మ, శ్రీనివాస్ శర్మ, విశాల్ శర్మ, దేవాలయ చైర్మన్ నందాల తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, నాయకులు సాయిని తిరుపతి, గౌడ నర్సయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం.. మిస్సింగ్ కేసు నమోదు



**కరీంనగర్ క్రైం,జూలై 02 ,ప్రజాజ్యోతి:** కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమయిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. త్రీటౌన్ సీఐ జాన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన మర్రిబోయిన అనిల్(25), జూన్ 25వ తేదీన ఇంట్లో నుండి బయటకి వెళ్ళి వస్తానని చెప్పి వెళ్ళి తిరిగి ఇంటికి రాలేదు, కుటుంబ సభ్యులు ఎంత వెతికిన కనిపించలేదు, దీంతో కరీంనగర్ 3టౌన్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు, అనిల్ ఇంట్లో నుండి వెళ్ళినప్పుడు తెలుపు రంగు షర్ట్, బ్లాక్ ప్యాంట్ ధరించి ఉన్నాడని ఎత్తు 4" ఉండి చామన చాయ రంగులో ఉంటారని తెలిపారు, ఎవరికి అయినా తప్పిపోయిన వ్యక్తి కనిపిస్తే కరీంనగర్ త్రీటౌన్ పోలీస్ స్టేషన్ లో తెలపాలని సీఐ తెలిపారు,

# ఖర్గే సభపై కాంగ్రెస్ నజర్

**- పెద్ద ఎత్తున నేతలను తరలించేందుకు ప్రయత్నాలు**

**- స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక ప్రణాళిక**

**- గ్రామస్థాయి నేతల కోసమే సదస్సు**

**కరీంనగర్ :** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాష్ట్ర పర్యటన వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల, బ్లాక్ శాఖల అధ్యక్షులను, ముఖ్య నేతలను పెద్ద ఎత్తున తరలించేందుకు సన్నద్ధమవుతున్నది. మూడు నెలల్లోగా స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈనెల 4న ఎల్‌బీ స్టేడియంలో ఖర్గే ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న గ్రామ, మండల, బ్లాక్, జిల్లా శాఖల అధ్యక్షుల సమ్మేళనం రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేసి పటిష్టమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయాలని అధిష్ఠానం భావిస్తోంది. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఇప్పటికే జిల్లాల్లో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా, పార్లమెంట్ నియోజక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసన సభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో ఇప్పటికే ప్రత్యేక కార్యాచరణతో ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. డీసీసీ కార్యాలయంలో కవ్వంపల్లితోపాటు పార్లమెంట్ నియోజకవర్గ పీసీసీ సమన్వయ కర్తలు మహ్మద్ ఖాజా ఫకృద్దీన్, ఆడం రాజ్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి తదితర నేతలు సమావేశంలో పాల్గొని క్షేత్రస్థాయి నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కాంగ్రెస్ నేత వి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి నేతల, ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. వి నరేందర్‌రెడ్డితో పాటు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, వైద్యుల అంజన్‌కుమార్, బుచ్చిరెడ్డి, సరిళ్ల ప్రసాద్, భూమాగౌడ్, శ్రవణ్‌నాయక్, పిట్టల శ్రీనివాస్, నేతికుంట యాదయ్య, వెన్నం రజితారెడ్డి, చర్ల పద్మ, సిరాజ్ హుస్సేన్ తదితర నాయకులు సన్నాహక సమావేశానికి హాజరయ్యారు. ఖర్గే సభకు పెద్ద ఎత్తున క్షేత్ర స్థాయి నేతలను తరలించేందుకు సంసిద్ధత ప్రకటించారు. క్షేత్ర స్థాయిలో ఉన్న అన్ని కమిటీల నేతలను ముఖ్య కార్యకర్తలను చైతన్య వంతులను చేయాలని భావిస్తున్నారు. ఎన్నికల విషయంలో రాష్ట్ర హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో గ్రామ స్థాయి నేతలు కూడా సభపపై ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. నియోజక వర్గ స్థాయి నేతలు ఆయా గ్రామాల బాధ్యులను గుర్తించి వారికి వాహనాలను సమకూర్చి గ్రామ స్థాయి నేతల తరలింపునకు కార్యాచరణ రూపొందించారు. గ్రామ మండల బ్లాక్, జిల్లా శాఖల అధ్యక్షులకు మాత్రమే పరిమితమైన సదస్సు అయినా అనుబంధ సంఘాల నేతలను, క్షేత్ర స్థాయిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నేతలను కూడా తరలించాలని నిర్ణయించారు. ఇప్పటి నుంచి ప్రతి వారం, పదిహేను రోజులకు ఏదో ఒక కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి ఇప్పటికే అందిన ఫలాలను వివరించేందుకు కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బిఆర్ఎస్, బీజేపీ చేస్తున్న ప్రచారాలను తిప్పికొట్టే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

# ఎల్కతుర్తి కూడలి వద్ద సిగ్నల్ పాయింటును ఏర్పాటు చేయాలి

**ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు.**

**ఎల్కతుర్తి జులై 2 (ప్రజా జ్యోతి):**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం ధర్మసమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు మాట్లాడుతూ. సిద్దిపేట కరీంనగర్ వరంగల్ జిల్లాలకు ముఖ ద్వారంగా జంక్షన్ అయిన ఎల్కతుర్తి కూడలి వద్ద వాహనాలు సరైన మార్గంలో వెళ్లేందుకు సిగ్నల్ పాయింట్ ను దారి సూచికలను ఏర్పాటు చేయాలన్నారు. వాహనాదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు ఈ సందర్భంగా కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల జులై 02 ప్రజాజ్యోతి ప్రతినిధిః**

కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రొసీడింగ్ పత్రాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంత%శీ% రాజం, స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు మండల బీసీ సెల్ అధ్యక్షులుముక్కెర లింబాద్రి, మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ ప్రియాంక సురేష్, అచ్చ లావణ్య, గోపు సురేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల



నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాల భాగంగా అమ్మవారికి లక్ష పుష్పార్చన



**కోరుట్ల జులై 02 ప్రజాజ్యోతి ప్రతినిధిః**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు. ఇందులో భాగంగా వారాహి మాత కు మంగళవారం రాత్రి లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు.వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు ల నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4 వరకు జరుపుకుంటారు. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢమాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు.గణేశ నవదుర్గ మండలి ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతున్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.దసరా నవరాత్రులకు, వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని, ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం, నైవేద్యం అభిషేకం హోమం ఉంటాయని, సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్లతో ప్రజలకు తప్పనున్న ఇబ్బందులు

**50 కోట్ల వ్యయంతో నిర్మించిన మరియు నిర్మాణం కానున్న ఆర్ అండ్ బి మరియు పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణం**

**చెన్నారావుపేట జూలై2 ( ప్రజా జ్యోతి):**

చెన్నారావుపేట మండలం లో పళ్ళు రోడ్లుశంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం అమీనాబాద్ నుండి దీక్షకుంట వరకు వయా దుబ్బతండా వరకు 2 కోట్ల 10 లక్షల వ్యయంతో నిర్మించనున్నబీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.ఎల్లయ్యగూడెం నుండి బాపునగర్ వరకు 2 కోట్ల 60 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం. ఎల్లయ్యగూడెం %చీశీ%.02 కాలనీ నుండి అవుసలి తండా వరకు 2 కోట్ల 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.పాపయ్యపేట నుండి అయోధ్యనగర్ వరకు 4 కోట్ల 50 లక్షలతో బీటీ రోడ్డు పునరుద్ధరణకు శంకుస్థాపన అమీనాబాద్ నుండి శంకరమ్మ తండా వరకు 90 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణమునకు శంకుస్థాపన.గొల్లపల్లి నుండి ఈర్యా తండా వరకు 1 కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.ఈర్యా తండా %ఇ% రోడ్డు నుండి బాల్యనాయక్ తండా వరకు 1 కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చెన్నారావుపేట నుండి కేసముద్రం రోడ్డు(తిమ్మరానిపహాడ్ క్రాస్ రోడ్డు నుండి చంద్రుతండా వరకు) బీటీ రోడ్డు విస్తరణ పనులు పూర్తయినాయి, ప్రారంభోత్సవం నెక్కొండ నుండి సంగెం రోడ్డు



( చంద్రగొండ క్రాస్ నుండి గొల్లపల్లి వరకు) రోడ్డు విస్తరణ పనులు పూర్తయినాయి, ప్రారంభోత్సవం జల్లి నుండి లింగగిరి రోడ్డు రోడ్డు విస్తరణ పనులు పూర్తయినాయి, ప్రారంభోత్సవం.నెక్కొండ మండలం కేంద్రం %=ఒదీ% బైపాస్ రోడ్డు నుండి సాయిరెడ్డిపల్లి( వయా పత్తిపాక) వరకు 4 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన సూరిపెల్లి నుండి చిన్నకొరుపోలు వరకు 2 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రజలను ఇబ్బందులు తప్పనున్నాయని , ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమన్నారు.